క్లుప్తంగా

రైతుల సేవలో సహకార సంఘాలు

గణపవరం: రైతులకు సేవలందించడంలో సహకార సంఘాల పాత్ర ప్రముఖమైనదని పలువురు అన్నారు. మంగళవారం గణపవరం మండలం కాశిపాడులో సహకార వారోత్సవాల సందర్భంగా కాశిపాడు సొసైటీ, జిల్లా పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని సొసైటీ ఛైర్ పర్సన్ కోట సత్యనారాయణ ప్రారంభించారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు జంపన పద్మావతి రమేష్‌రాజు, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చిన్నం సిల్వెస్టర్ రాజు, జిల్లా పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏఆర్‌కే పరమేశ్వర్లు, మండల శాఖ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

చింతమనేని ప్రభాకర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

దెందులూరు: దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రభుత్వ అధికారులపై దాడి- దౌర్జన్యాలు, వ్యక్తిగత దూషణలపై ఉద్యోగుల సంఘాలు, మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో ముసునూరు తహసీల్దార్ వనజాక్షిపై దాడి-దౌర్జన్యం, వ్యక్తిగత దూషణ చేసిన సంగతి రాష్ట్రమంతా తెలిసిందే. ఈ ఘటనలో చింతమనేనితో పాటు మరికొంత మందిపై గతంలో నాన్‌బెయిల్ బుల్ కేసు నమోదైంది. ప్రస్తుతం పెదవేగి తహసీల్దార్ దళితుడు కావడంతో ఆయనను వ్యక్తిగతంగా దూషించడంపై కోస్తా జిల్లాలో దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, జెడ్పీ వైస్ చైర్మన్ పీ.విజయ్‌బాబు, విజిలెన్స్ మానటరింగ్ మెంబరు, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్ల కిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర దళిత జేఏసీకి ఈ విషయం తెలియజేశారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తక్షణమే జోక్యం చేసుకుని చింతమనేని, ఆయన అనుచరులపై కేసు నమోదు చేయాలని వారు కోరారు. త్వరలో ఉద్యమం ఉధృతం చేస్తామని విజిలెన్స్ అండ్ మానటరింగ్ మెంబర్ నిట్టాలీలా నవకాంతం గంగరాజు జోగన్నపాలెంలో ప్రకటించారు.

కేంద్ర బృందం పర్యటన

పెదవేగి : పెదవేగి మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును అధ్యయనం చేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం మంగళ వారం స్థానిక ఎంపీడీవో గంజి రాజ్‌మనోజ్‌తో కలిసి పలు గ్రామాల్లో పర్యటించింది. తొలుత మండలంలోని కూచింపూడిలో పర్యటించిన బృందం పేజ్-1లో నాడు- నేడులో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కేంద్ర బృందంలో రాజేష్, ఆలోక్, శివమ్, అమృత్, అమిత్ నమో ఉన్నారు. ఐసీడీఎస్, సీడీపీవో, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, ఎంఈఓ, పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద కేంద్రం సందర్శన

భీమడోలు: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా భీమడోలులోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని మంగళవారం ఆరు రాష్ట్రాలకు చెందిన కేంద్ర బృందం సభ్యులు సందర్శించింది. వివరాలను గ్రామ కార్యదర్శి ఎస్.ఠాగూర్ నుంచి అడిగి తెలుసుకున్నారు. కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, ఈవోఆర్డీ సుందరి, చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదం

గణపవరం: విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని గణపవరం చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ డా.నిర్మలకుమారి అన్నారు. మంగళవారం డిగ్రీ కాలేజీలో ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయం స్థాయి చెస్ పోటీను ఆమె ప్రారంభించారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలనుంచి 110 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ, కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి కాకర్ల శ్రీను, కాకర్ల రాము, సభ్యులు శ్రీరామ్, అవంతి సత్తిబాబు, సీహెచ్ సత్యనారాయణరాజు, వైస్ ప్రిన్సిపల్ మధురాజు, ఐక్యూ కోఆర్డినేటర్ జీవీ రావు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు కాకర్ల శ్రీను, అవంతి సత్తిబాబు భోజన సదుపాయం కల్పించారు.

అవగాహన సదస్సు

ఉంగుటూరు: కొల్లేరు అభయారణ్య ప్రతిపాదిత సున్నిత పర్యావరణ ప్రాంతం పది కిలోమీటర్లు కాంటూరు పరిధిని పెంచుతున్నందున రైతులు ప్రజలు సహకరించాలని తహసీల్దారు వెంకటరమణ కోరారు. మంగళవారం ఉంగుటూరు ఎంపీడీవో సమావేశం మందిరంలో కొల్లేరు కాంటూరు పరిధిని పెంచుతున్న నేపథ్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. అటవీ సెక్షన్ ఆఫీసరు జ.గంగారత్నం, ఎంపీడీవో ప్రేమాన్విత, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మీ, డీటీ బొడ్డేపల్లి ప్రసాదు, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు

దెందులూరు: రాజమండ్రి నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు మంగళవారం కొవ్వలి వద్ద డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ కారులో ప్రయాణిస్తున్న రిటైర్డ్ పోలీస్ అధికారికి స్వల్ప గాయాలయ్యాయి. ఆయన వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లి ప్రాథమిక చికిత్స చేయించుకుని వెళ్లారని దెందులూరు ఏఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

జగనన్ననే మరోసారి సీఎంగా ఎన్నుకుందాం

- పలు గ్రామాల్లో 'ఏపీకి జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమం
- ఉత్సాహంగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు
- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం



ఉంగుటూరు: అభివృద్ధి, సంక్షేమ వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, నాయకులు



దెందులూరు: కొవ్వలిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు

నిడమర్రు: సంక్షేమ సారథి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని మంగళవారం నిడమర్రు గ్రామ సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని ఆపార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ 53 నెలలుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమంపై ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గణాంకాలతో కూడిన బోర్డును పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గ్రామంలో సంక్షేమ పథకాలతోపాటు, గ్రామ అభివృద్ధికి రూ. 29.5 కోట్లు కేటాయించిందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి నిడమర్రు వాసులు ఆశీర్వదించాలని కోరారు. ముందుగా గ్రామంలోని వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాట్నూరి ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షుడు దూసనపూడి సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు గుడిసె జాన్‌బాబు, పెరిచర్ల రాంబాబు, కన్నాజి బాలాజీ, తడిమింటి వెంకటేష్, గణపతి శ్రీను, అంబళ్ల శ్రీను, అంబటి సంజీవరావు, తాడి ధనరాజు తదితరులున్నారు.

నేడు మండలపర్రు సచివాలయం పరిధిలో..

మండలపర్రు గ్రామ సచివాలయం పరిధిలోని మండలపర్రు, గుణపర్రులో బుధవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు.

జగనన్న పాలన రాష్ట్రానికి అవసరం

దెందులూరు: ప్రజలందరికీ జగనే ఎందుకు కావాలో నాలుగున్నరేళ్ల పాలనలో గుర్తించారని వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం గంగరాజు అన్నారు. మంగళవారం కొవ్వలిలో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, సర్పంచ్ ఇంటేటి మధులత, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, జిల్లా కార్యదర్శి గొల్లా వీరాస్వామి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని కామిరెడ్డి నాని ఎగురవేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా ఏసుబాబు, మల్కాపురం సర్పంచ్ పీ. సునీత, ఉపసర్పంచ్ నిరంజన్, వైఎస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, గృహసారథులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామా జగన్

ఉంగుటూరు: సంక్షేమం, అభివృద్ధికి చిరునామా సీఎం జగన్‌మోహనరెడ్డి అని ఉంగుటూరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మరడ మంగరావు అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం చేబ్రోలు సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే సీఎం ఎందుకు కావాలి కార్యక్రమం



నిడమర్రు: సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ సంకు సత్యకుమార్

నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో గ్రామంలో రూ.4.70 కోట్లు అభివృద్ధి సంక్షేమానికి ఖర్చు చేసినట్టు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సచివాలయ మండల అధ్యక్షుడు పెనుగొండ బాలకృష్ణ ,గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు కరణం బుజ్జి తదితరులు మాట్లాడారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. నోడల్ ఆఫీసరు షంషుద్దీన్, ఎంపీటీసీ చాంబర్ మండల అధ్యక్షుడు బందారు నాగరాజు, నాయకడు ఆకుల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి ఎంపీటీసీ సభ్యురాలు మనసాల నాగమణి, కో ఆప్షన్ సభ్యుడు షాజహన్, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి పాల్గొన్నారు.



పెదవేగి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తాతా రమ్య

రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు

భీమడోలు: రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య, భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. గుండుగొలను సచివాలయం-1 పరిధిలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే నినాదంలో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందిన రూ.43 కోట్ల విలువ గల నగదు వివరాలను తెలియజేస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూర్మా లక్ష్మీరాజ్ కుమార్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, సచివాలయాల మండల కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నత్తా నాగిని, నాగనబోయిన వెంకటేశ్వరమ్మ, వార్డు సభ్యుడు గొటికల మురళీ, గ్రామకార్యదర్శి మురళీ, పెద్దలు నల్ల శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అవినీతి రహితంగా పాలన

పెదవేగి : వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి రహితంగా పాలన అందించామని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మంగళవారం పెదవేగి మండలం కవ్వగుంట గ్రామ సచివాలయం వద్ద పల్లెకు పోదాం అనే కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ మద్దాల వాణి ప్రారంభించారు. ముందుగా సంక్షేమ పథకాల ప్రదర్శన ఫ్లెక్సీని ఎంపీపీ, సర్పంచ్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జానంపేట బాబు, మాజీ సర్పంచ్ మద్దాల నాగయ్య, పామర్తి వీరయ్య, పచ్చిగల రమేష్, గొడుగు కిరణ్ మల్లవెల్లి నాగరాజు, ఆరేపల్లి రత్నాకరరావు, పసుపులేటి రాజేష్ పాల్గొన్నారు.

చైతన్య దీపికలు గ్రంథాలయాలు



ఉంగుటూరు: శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభించిన వైఎస్సార్ సీపీ నాయకులు



భీమడోలు: గ్రంథాలయాల ప్రాముఖ్యత కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, వైఎస్సార్ సీపీ నేతలు, విద్యార్థులు

గణపవరం: గ్రంథాలయాలు చైతన్య దీపికలని, స్వాతంత్ర్యోద్యమంలో గ్రంథాలయాల పాత్ర ప్రముఖమైనదని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ ఇందుకూరి రామకృష్ణంరాజు అన్నారు. మంగళవారం గణపవరం మండలం పిప్పర శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందుకూరి జ్యోతి ప్రజ్వలన చేసి, నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి వారోత్సవాలను ప్రారంభించారు. విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, అభివృద్ధి కమిటీ సభ్యుడు గుడ్ల వెంకటకృష్ణారావు, ఐవీఎస్ రాజు, పమ్మి కృష్ణశాస్త్రి, ప్రముఖ చిత్రకారుడు రాజు బత్తులు, గ్రంథాలయ అధికారి పి.రంగారావు పాల్గొన్నారు. గణపవరం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను గణపవరం సర్పంచ్ మూర అలంకారం ప్రారంభించారు.

నేటి బాలలే రేపటి పౌరులు

ఉంగుటూరు: నేటి బాలలే రేపటి పౌరులని వైఎస్సార్ సీపీ జిల్లా వీవర్స్ అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉంగుటూరు శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను దొంతంశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. ఎంపీటీసీ- 1 పెనుగొండ బాలకృష్ణ, ఎంపీటీసీ- 2 సందక రాంబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, నాయకుడు నారాయణ కృష్ణ, పాఠశాల-1 హెచ్‌ఎం పెద్దిరాజు పాల్గొన్నారు. తొలుత నెహ్రూ చిత్ర పటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రంథపాలకుడు గంగాధరరావు పాల్గొన్నారు. ఉంగుటూరు-1 ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు



గణపవరం: పిప్పరలో గ్రంథాలయ వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఇందుకూరి

పోటీలు నిర్వహించి విజేతలకు ఎంఈవో కె. శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయురాలు ఎం.ప్రశాంతి సరోజిని సౌజన్యంతో విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ హెచ్‌ఎం శిరిమామిళ్ల పెద్దిరాజు, నాయకురాలు మంద జయలక్ష్మి, పాఠశాల-3 హెచ్‌ఎం చక్రవర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

భీమడోలు: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగా అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఆట్టహాసంగా ప్రారంభమయ్యాయ. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 135వ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమాన్ని జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్య శ్రీనివాస్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల ఉమా మహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీతోపాటు, వైఎస్సార్ సీపీ నాయకులు, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్ హాజరయ్యారు. భీమడోలు శాఖా గ్రంథాలయానికి పంచాయతీ స్థలాన్ని కేటాయిస్తామని పాము మాన్‌సింగ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల చైర్మన్ గుల్ల నూకరాజు, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ యర్రంశెట్టి ఏడుకొండలు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు శశికాంత్, నాగరాజు, హెచ్‌ఎం బి.సత్యనారాయణ, టీచర్లు లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పూళ్ల, గుండుగొలనులో..

పూళ్లలో సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్, ఎఎంసీ ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకట కృష్ణారావు, మానవత మండల శాఖ మాజీ అధ్యక్షుడు పచ్చా వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చిన్నారులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. గుండుగొలనులో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచ్ కుర్మా లక్ష్మీరాజ్‌కుమార్, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ ప్రారంభించారు. ఎంపీటీసీలు నాగనబోయిన వెంకటేశ్వరమ్మ, అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్ల శంకర్, గ్రంథపాలకులు జి.నాగమణి, వార్డు సభ్యులు, పెద్దలు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

దెందులూరు: పోతునూరులో గ్రంథాలయ అధికారి రాంబాబు ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సర్పంచ్ బోదుల స్వరూప్, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి బెజవాడ వరప్రసాద్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చల్లపల్లి ఛారిటబుల్ ట్రస్ట్, పుస్తక పఠనం కేంద్రంలో చల్లపల్లి వెంకటేశ్వరరావు, గిరిజా దేవి ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకట్రామయ్య చిత్రపటానికి చల్లపల్లి కృష్ణ, చల్లపల్లి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీఆర్వో ప్రసాద్, సర్వేయర్ ఫణి, చారిటబుల్ ట్రస్టు సభ్యులు శ్రీలత, అల్లు వెంకటేశ్వరరావు, గిరిరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు. దెందులూరులో గ్రంథాలయాధికారి ఝాన్సీ ఆధ్వర్యంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.

పెదవేగి మండలంలో..

పెదవేగి : బాలల దినోత్సవం, 56 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ సందర్భంగా మంగళవారం ఎంపీపీ తాతా రమ్య జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ తాతా సూరిబాబు, పెదవేగి గ్రంథ పాలకుడు అరుణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



మండలపర్రు పంచాయతన క్షేత్రంలో ప్రత్యేక అలంకరణలో ఉమా నీలకంఠేశ్వరస్వామి

నిడమర్రు: కార్తీక మాసం ప్రారంభ సందర్భంగా మంగళవారం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బువ్వనపల్లి ఉమా మార్కేండేశ్వరస్వామి, మండలపర్రు ఉమా నీలకంఠేశ్వరస్వామి పంచాయితన క్షేత్రంలోను క్రొవ్విడి, బావాయిపాలెం, అడవికొలను, చానమిల్లి శివాలయాల్లో తెల్లవారు నుంచి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

దెందులూరు: మండలంలో గ్రామగ్రామాన కార్తీక మాసోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. అన్ని గ్రామాల్లో గౌరిదేవి, శివాలయాల్లో భక్తులు, అమ్మవార్లు, స్వామివార్లకు వివిధ పుష్పాలతో విశేషాలంకరణలో చేశారు. నైవేద్యాలను సమర్పించారు. ఉంద్రాజవరం, దెందులూరు, చల్లచింతలపూడి, పోతునూరు, జోగన్నపాలెం, కొవ్వలి, గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీక మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

కిటకిటలాడిన శైవక్షేత్రాలు

భీమడోలు: కార్తీక మాసం పురస్కరించుకుని మంగళవారం తెల్లవారుజాము నుంచి శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల వ్యాప్తంగా భీమడోలు, గుండుగొలను, పూళ్ల, కురేళ్లగూడెం, పాతూరు తదితర గ్రామాల్లోని గోదావరి కాల్వలో భక్తులు, మహిళలు పుణ్య స్నానాలచరించారు. అనంతరం భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసారు. భీమడోలులోని శ్రీపార్వతీ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో 60 మంది శివ మాలను ధరించారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజలకు ఎంతో మేలు



చింతాయిగూడెంలో ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన చేరువైందని ఈవిషయాన్ని ప్రజలు గ్రహించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం చిన్న వెల్లమిల్లి సచివాలయ పరిధిలోని చింతాయిగూడెం, లంబాడిగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వాసుబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ ప్రధాన రహదారిని రూ. 6 కోట్ల వ్యయంతో బాదంపూడి తెలికచర్ల రహదారి వెల్లమిల్లి మీదుగా అభివృద్ధి చేసినట్టు తెలిపారు. గ్రామంలో అంతర్గత రహదార్లు నిర్మించామన్నారు. పథకాలు అర్హులందరికీ అందజేశామన్నారు. రాబోయే ఎన్నికలలో మరోసారి జగన్‌ని ఆశీర్వదించాలని వాసుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, సర్పంచి కుమార్ రాజ, ఉపసర్పంచి నాగు, నాయకులు డా.కుమార్, సాయి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర బృందం


పెదవేగి : మండలం విజయరాయిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని డీపీఆర్‌సీ కేంద్ర బృందం మంగళవారం పరిశీలించింది. ఆరుగురు సభ్యుల బృందం 142 అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహిస్తున్న విధి విదానాలను అడిగి తెలుసుకున్నారు. పెదవేగి ఎంపీడీఓ, సీడీపీఓ, సూపర్‌వైజర్లు హాజరయ్యారు.

ఆనందోత్సాహాలతో బాలల దినోత్సవం


ఉంగుటూరు: బాలల దినోత్సవం సందర్భంగా కైకరం హైస్కూల్లో మంగళవారం హెచ్‌ఎం జి.ప్రసాదరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వారం రోజులుగా నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు కోనే సత్యనారాయణ, సీహెచ్ శ్రీనివాసకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉప్పాకపాడులో ప్రధానోపాధ్యాయుడు నక్క సుధాకర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు అల్లు శ్రీను, శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

దెందులూరు: మసీదుపాడు పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, విద్యా కమిటీ చైర్మన్ రామకృష్ణ, స్కూల్ హెచ్‌ఎం మాలతీ 60 మంది



పెదపాడు: అప్పనవీడు ఆశాజ్యోతి వికలాంగుల పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీ కోటగిరి శ్రీధర్



ఉంగుటూరు: కైకరం హైస్కూల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు తోట ఎడ్వర్డ్ సహకారంతో బహుమతులు అందజేశారు.

దివ్యాంగుల పాఠశాలకు ప్రభుత్వ సహాయం అందిస్తాం

పెదపాడు: దివ్యాంగుల సేవ భగవంతుని సేవతో సమానమని ప్రభుత్వం తరుపున ఇలాంటి పాఠశాలలకు సాయమందిస్తామని ఏలూరు పార్లమెంట్ సభ్యుడు కోటగిరి శ్రీధర్ తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులోని ఆశాజ్యోతి వికలాంగుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా ఎంపీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ పాల్గొన్నారు.

పెదపాడు మండలంలో..

పెదపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రంథపాలకుడు డీ జాన్‌బాబు, వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, ఉపాధ్యాయుడు ప్రభాకరరావు, వంశీమోహన్ పాల్గొన్నారు.

వట్లూరు గురుకుల పాఠశాలలో..

వట్లూరులోని గురుకుల పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకుని లిడ్‌క్యాప్ డైరక్టరు సొంగా సందీప్ విద్యార్థులకు మిఠాయిలు పంచారు. వట్లూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎక్స్‌ఫర్ట్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.

గణపవరం మండలంలో..

గణపవరం: బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం గణపవరం మండలంలో పాఠశాలల విద్యార్థులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. నెహ్రూ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణపవరం ఎంఈవోలు పుచ్చల శేషు, గొర్రెల బాలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.